రాగం: నాటకురంజి

తాళం: తిశ్ర ఆది

మందులు మాకులు మఱి యేలా
అందులనే గుణమయ్యీని

1. చుంగుల నీ తెలిచూపులు రమణుని
కంగజ బాణములయి తాకె
రంగగు వీడెపు రసములకారము
లెంగిలవక పతికియ్యగరాదా

2. పెడ నీ నవ్వులవెన్నెల విభునికి
వడిగల యండయి వడదాకె
అడరగనతిరసమమృతరసాయనము
వొడలికితవతని కొసగగరాదా

౩. చెలి నీ కుచములు శ్రీవేంకటపతి
కలయిక రుచులయి కళదాకె
కులికేటి గోళ్ళకొన యెచ్చెరికల
తెలియగ మఱపులు దెలపగరాదా